దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 245 | శనివారం 12. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00


## బీసీల జనాభా లెక్కలు తేల్చాలి..

**తొలి సమయం హైదరాబాద్**

హైదరాబాద్: దేశవ్యాప్తంగా బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితంగా తేల్చడంతోపాటు.. వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణనపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చిన దానం కాదని, సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా సాగిన పోరాటం ఫలితంగా లభించిన హక్కు అని స్పష్టం చేశారు.బీసీలకు న్యాయం చేయాలంటే ముందుగా వారి జనాభా ఎంత ఉందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. వారి జనాభాతోపాటు విద్య, ఉద్యోగాలు, ఆర్థిక పరిస్థితి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై కచ్చితమైన సమాచారం ఉంటేనే ప్రభుత్వాలు సరైన విధానాలను రూపొందించగలవని తెలిపారు. డేటా లేకుండా బీసీలకు ఎంత వాటా కల్పించాలో ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు.

## కమీషన్లు నాకెందుకు!?

- దేవుడు నాకు అన్నీ ఇచ్చాడు.. ఇంకా కక్కుర్తి ఎందుకు!?
- డబ్బులు కావాలనుకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో
- వేల కోట్లు సంపాదించేవాడ్ని.. కక్కుర్తిపడే జాతకం కాదు నాది
- జెన్‌జీ గురించి కాదు.. ఆల్ఫా, బీటాల గురించి ఆలోచిస్తున్నా
- పేదలకు న్యాయం జరగాలనే విద్య, న్యాయ శాఖలు తీసుకున్నా
- చట్టాన్ని కేంద్రం ఆమోదించగానే అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ
- స్కిల్ డెవలప్‌మెంట్‌పై అధ్యయనానికి విదేశాలకు ఎమ్మెల్యేలు
- కేటీఆర్‌ను చూసి అసహ్యించుకునేవాళ్లే, అసూయ పడేవాళ్లు లేరు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ పాపం నాది కాదు.. కేసీఆర్ సర్కారుది
- కాలేజీలపై దాడులు చేసి మరీ ఫిరాయింపుల్ని ప్రోత్సహించింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, సన్నిహితుల కాలేజీలకే నిధులిచ్చింది
- పాలమ్మితే, పూలమ్మితే వందల కోట్లు వస్తాయా!?:
- అసెంబ్లీలో విద్యా విధానంపై లఘు చర్చలో సీఎం రేవంత్ రెడ్డి



**తొలి సమయం హైదరాబాద్**

విద్యాశాఖ అనేది అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖ అని, ముఖ్యమంత్రి విద్యాశాఖను నిర్వహిస్తున్నారంటే ఆ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం, సెప్టెంబర్ 11వ తేదీ) అసెంబ్లీ వేదికగా సీఎం విద్యాశాఖను తన వద్దే ఉంచుకోవడంపై వస్తున్న విమర్శలకు వివరణ ఇచ్చారు. 'విద్యా శాఖ అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖ. ముఖ్యమంత్రి విద్యాశాఖను నిర్వహిస్తున్నారంటే ఆ శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్టే. విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష చేస్తే మొత్తం ప్రభుత్వ వ్యవస్థ పాల్గొంటుంది. చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ సహా అధికారులు సమీక్షకు హాజరవుతారు. మంత్రిగా విద్యాశాఖ సమీక్ష చేస్తే సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రమే హాజరవుతారు. ముఖ్యమంత్రిగా విద్యాశాఖను సమీక్షిస్తే మొత్తం వ్యవస్థను ఒకే, టేబుల్‌పైకి తీసుకురాగలుగుతాం. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే అవకాశం ఉంటుంది. విద్యాశాఖకు ఫుల్‌టైమ్ మంత్రి లేరని పరిమిత సమాచారంతో విమర్శలు చేయడం సరికాదు. వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగేలా ప్రభుత్వం పనిచేస్తోంది. పేదలకు మేలు జరిగే శాఖలను ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించాలి. న్యాయశాఖ, విద్యాశాఖ వంటి కీలక శాఖలను నా వద్దే ఉంచుకున్నా. ప్రజాస్వామ్యంలో పీఎం, సీఎం, డీఎం అత్యంత శక్తివంతమైన పదవులు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న అధికార పరిధి అత్యంత కీలకమైనది. మంత్రులందరూ ముఖ్యమంత్రికి సహాయక వ్యవస్థగా పని చేస్తారు. అధికారులు, ఇతర వ్యవస్థలు కూడా ప్రభుత్వానికి సహాయక వ్యవస్థలే. పేదలకు మేలు చేసే నిర్ణయాలు వేగంగా తీసుకోవడమే లక్ష్యం.ప్రైవేటు విద్యా వ్యవస్థలో రెండున్నరేళ్లకే పాఠశాలకు పంపిస్తున్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఐదేళ్లకు పాఠశాలకు పంపిస్తున్నారు. అందుకే తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తున్నారు. నర్సరీ, ఎల్.కే.జీ విధానంతో పాటు ఇంగ్లీష్ భాష కోసం తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తున్నారు. అందుకే ప్రభుత్వం పాఠశాలల్లో మొట్ట మొదటిసారిగా ప్రీ ప్రైమరీ విధానాన్ని ప్రారంభించాం. ఈ ఏడాది 64 వేల మంది ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నాం. నర్సరీ నుంచి 12 వ తరగతి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. సెంట్రలైజ్డ్ కిచెన్స్ డిజైన్ చేసి నాణ్యమైన హైజెనిక్ బ్రేక్ ఫాస్ట్, భోజనం అందిస్తున్నాం. విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నాం. పదేళ్లు వాళ్లు పట్టించుకోకపోతే మేం అధికారంలోకి రాగానే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాం. ఒక రేవంతన్నగా మేం ఇన్ని చేసినా ఎప్పుడూ చెప్పుకోలేదు' స్పష్టం చేశారు.

## 17న పబ్లిక్ గార్డెన్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**తొలి సమయం హైదరాబాద్** ఈనెల 17 వతేదీన నాంపల్లి లోని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే తెలంగాణా ప్రజా పాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం నిర్వహణా ఏర్పాట్లపై గురువారం డా.బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, క్రిస్టినా చొంగ్తూ, శిఖా గోయల్, హైదాబాద్ సిపీ సజ్జనార్, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి తదితర సీనియర్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా పాలనా దినోత్సవాన్ని మిగతా 2లో..

## తెలంగాణపై అల్పపీడన ప్రభావం

**తొలి సమయం హైదరాబాద్**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా నేటి నుంచి వర్షాలు ఊపందుకోనున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఉత్తర, తూర్పు తెలంగాణ పరిధిలోని గోదావరి పరీవాహక ప్రాంతాలతో పాటు సిరిసిల్ల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, సిద్దిపేట, హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. ముఖ్యంగా అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము సమయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తారంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలంగాణ వెదర్మాన్ హెచ్చరించారు. అర్ధరాత్రి వేళ ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, ములుగు జిల్లాలోని పలు ప్రాంతాల్లో 60 నుంచి 70 మిల్లీమీటర్ల వరకు భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయి. మరోవైపు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శుక్రవారం సాయంత్రం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు అక్కడక్కడా మోస్తరు వర్షాలు లేదా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో వర్షాలు మొదలవుతున్నందున ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు, రైతాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## భూకుంభకోణం బయట పెట్టినందుకే ఆ మంత్రి బర్తరఫ్



- దేశ చరిత్రలోనే అతిపెద్ద భూదోపిడి తెలంగాణలో జరుగుతోంది
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత బాధితులతో బీఆర్ఎస్ నేతలు సమావేశం
- మా ప్రభుత్వంలో 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత జాబితా ఇప్పుడు కోటి 16 లక్షల ఎకరాలకు చేరింది.
- ప్రభుత్వంలో ఇటీవల ఒక మంత్రి బర్తరఫ్ అయ్యారు.
- ఎందుకంటే, సీఎం రేవంత్ సోదరులు మంచిరేవులలో చేస్తున్న భూకుంభకోణం
- ఆ మంత్రి కుమార్తె బయటపెడితే చివరకు ఆ వ్యవహారం చినికి చినికి గాలివానలా మారింది"

## పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ

- బ్రిక్స్ కూటమి 18వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చిన రష్యా అధ్యక్షుడు
- ద్వైపాక్షిక అంశాలపై ప్రధాని మోడీతో చర్చలు
- 2030 నాటికి ఇరుదేశాల మధ్య 100 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యంగా ఒప్పందాలు
- సీమాంతర ఉగ్రవాదంతో దశాబ్దాలుగా పోరాడుతూనే ఉన్నాం
- మరోవైపు, ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అవసరమైతే మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నాం
- భారత్ ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో వీరి సమావేశానికి మరింత ప్రాధాన్యం



## రిజర్వాయర్లపై సోలార్ ప్రాజెక్టులు


ఫ్లోటింగ్ సోలార్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్ తెలంగాణ వాణి) రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని సౌర, ఫ్లోటింగ్ సోలార్, ఇతర సంప్రదాయేతర ఇంధన వనరులను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో తెలిపారు. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుపై విద్యుత్ మిగతా 2లో..

## 22ఏ పొరపాటు కాదు.. దురుద్దేశంతో చేసిన దుర్మార్గం



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు
- భూ భారతి పేరిట భూహారతికి పాల్పడుతున్నారు
- తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ సమావేశం
- ఫోన్ చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు.
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని స్వయంగా కలిసినా ఫలితం లేదు.
- 22ఏ పొరపాటు కాదు.. దురుద్దేశంతో చేసిన దుర్మార్గం.
- కేసీఆర్ నాయకత్వంలో పోరాడి ప్రభుత్వం మెడలు వంచుతాం.
- తప్పు కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నెపం నెడుతున్నారు.
- సీఎం రేవంత్‌రెడ్డి భూమే కేంద్రంగా పాలన చేస్తున్నారు.
- 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారు.
- హైడ్రాకు బడాబాబులు కనిపించరు.. పేదలపైనే వారి ప్రతాపం.
- పొంగులేటికి నైతిక బాధ్యత ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలి



## ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్

- దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ
- కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడి
- పిస్టల్స్, మ్యాగజైన్లు, బుల్లెట్స్, బైనాక్యులర్ చోరీ చేశారు.
- బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ఎవరెవరికి అనుమతి ఉందని విచారించాం. ఆర్మ్స్ కోర్టు ఇన్‌ఛార్జ్ వినోద్‌కుమార్‌తో పాటు ఆమ్యునేషన్స్ కోర్టు (ఆయుధాగారం) ఇన్‌ఛార్జ్ బల్లి మధులను అనుమానితులుగా విచారించాం. మా దగ్గర ఉన్న ఆధారాలతో మల్లేశ్ కదలికల గురించి ప్రశ్నించాం.
- కదలికల గురించి వాస్తవాలు చెప్పకుండా అతడు దాచిపెట్టాడు.
- తొలుత విచారణ కోసం మేం పిలిస్తే రాలేదు. ఫోన్ కాల్ లిస్ట్, వాట్సప్ చాటింగ్‌లు డిలీట్ అయ్యాయి.
- ఆ తర్వాత మల్లేశ్‌ను ప్రశ్నిస్తున్నప్పుడు ఆయన ముఖంలో చెమటలు పట్టి భయం కనిపించింది.
- కేసు తీవ్రతను ఆయన భార్యకు వివరించాం.
- ఆమె గట్టిగా ప్రశ్నించడంతో మల్లేశ్ నిజం అంగీకరించాడు.
- చోరీ చేసిన ఆయుధాలను నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని స్వగ్రామానికి తీసుకెళ్లి గుంతతీసి పాతిపెట్టాడు.

## అసెంబ్లీకి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారు

- మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ఢిల్లీలో జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలకి ఎమ్మెల్యే ఫిర్యాదు
- "అసెంబ్లీ వద్ద మాకు జరిగిన అవమానం చాలా బాధ అనిపించింది.
- మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగుతూ అరాచకం సృష్టించే యత్నం చేశారు.
- కుట్రలో భాగంగానే ఇదంతా జరిగిందని అర్థమవుతోంది.
- మమ్మల్ని రక్షించేందుకు మా ఎమ్మెల్యేలు ప్రయత్నించారు.
- ఎమ్మెల్యేలను తోసేస్తే కిందపడిపోగా.. వాళ్లను కూడా తొక్కేశారు.
- జగదీశ్‌రెడ్డి బీపీ పెరిగి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు.
- చాలా మంది శాసనసభ్యులకు దెబ్బలు తగిలాయి.
- ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై డీజీపీ ఆఫీసులో ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించలేదు"





## ఈ నెల 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ 25 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు సేవా సంకల్ప్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17న మోదీ జన్మదినం నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్, వ్యాసరచన పోటీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం కూడా ఉన్నందున, ఆ రోజు సాయంత్రం హైదరాబాద్‌లో 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమంతో ఈ అభియాన్‌ను ప్రారంభిస్తామన్నారు.

## హైదరాబాద్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి



- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్‌బాబు
- అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఐదో రోజు ప్రశ్నోత్తరాలు
- "టైర్-2 సిటీల్లోని ఐటీ టవర్లలో సంస్థల ఏర్పాటుకు ముందుకు రావట్లేదు.
- జిల్లాలోని ఐటీ టవర్ల సమీపంలో మౌలిక వసతులపై ఆలోచిస్తున్నారు.
- ఈ ఏడాదిలో 65 జీసీసీలు తీసుకొచ్చాం.
- 85 శాతం రెంటల్ స్పేసెస్ జీసీసీలతో నిండిపోయింది.
- జీసీసీల రాకతో రెండేళ్లలో లక్ష కొత్త ఉద్యోగాలు రానున్నాయి.
- కొత్త జీసీసీ పాలసీ తీసుకురావడానికి కృషి చేస్తున్నాం.
- డేటా సెంటర్ల ఏర్పాటుకు రూ.70వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం.
- డేటా సెంటర్ల ఏర్పాటుతో ఎన్ని లాభాలున్నాయో.. అన్ని అనర్థాలు కూడా ఉన్నాయి.
- ఏఐ వచ్చిన తర్వాత ఉపాధి కల్పన తక్కువగా ఉంది"

## తొర్రూర్ ఎస్టి నియోజకవర్గమైతే తొలి ఎమ్మెల్యే జాటోత్ సాయి కృష్ణనే - ప్రజల ఏకగ్రీవ కోరిక

**తొలి సమయం - తొర్రూర్ సెప్టెంబర్ 11;**



తొర్రూర్ ను ప్రత్యేక నియోజకవర్గంగా, అది కూడా ఎస్టి నియోజకవర్గంగా ప్రకటించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఒకవేళ ప్రభుత్వం తొర్రూర్ ను ఎస్టి నియోజకవర్గంగా ప్రకటిస్తే, ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా ప్రజా నాయకుడు, విద్యావేత్త జాటోత్ సాయి కృష్ణ ని చూడాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.

**ప్రజల మనసులో సాయి కృష్ణ ఎందుకు?**

ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో విద్యాసంస్థలను స్థాపించి, పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత చదువులు అందిస్తున్న వ్యక్తిగా సాయి కృష్ణ నిలిచాడు . నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఏ కులమైనా, ఏ వర్గమైనా అన్యాయం జరిగితే నిటారుగా నిలబడి ప్రశ్నించే ధైర్యవంతుడు. పార్టీలకు అతీతంగా ప్రజాభిమానం పొందిన నేతగా ప్రజలు అభిప్రాయం తెలుపుతున్నారు. టీకే తండా గ్రామంలో పేద కుటుంబంలో పుట్టి, అన్ని మండలాల్లోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే మనస్తత్వం, మంచి హృదయం ఉన్న వ్యక్తిగా ఆయనకు పేరు ఉంది. అధికార యంత్రాంగంలోనూ ఆయనకు మంచి పట్టు ఉంది. అందుకే తొర్రూర్ నివాసిగా, సొంత గడ్డ బిడ్డ అయిన జాటోత్ సాయి కృష్ణ కే పట్టం కట్టాలని మెజారిటీ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## స్టైఫండ్ డబుల్..ఆయుష్ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలకు ధన్యవాదాలు**
- **కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ**

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 11:**



ఆయుష్ విభాగంలోని హౌస్ సర్జన్లు,పీజీ విద్యార్థుల స్టైఫండ్లను ప్రభుత్వం భారీగా పెంచింది.హౌస్ సర్జన్ల స్టైఫండ్ రూ.13,754 నుంచి రూ.29,792కు, పీజీ విద్యార్థుల స్టైఫండ్ రూ.34,385 నుంచి రూ.74,482కు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.స్టైఫండ్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయుష్ విద్యార్థులు,డాక్టర్లు సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్పర్సన్, వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్ అల్లం రమ హర్షాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆయుష్ విద్యార్థుల స్టైఫండ్‌ను భారీగా పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు.ఈ నిర్ణయంతో హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులకు ఆర్థిక భరోసా కలగడంతో పాటు వారి విద్య, శిక్షణపై మరింత దృష్టి పెట్టేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.ఆయుష్ వైద్య విధానాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు స్వాగతించదగ్గవని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్‌లో ఆయుష్ వైద్య రంగానికి మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 11**

వనపర్తి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన వెంకటాపురం ప్రధానోపాధ్యాయుడు నందిపాటి శివశంకర్ సార్ గారికి శుక్రవారం పి.జె.పి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువా ,బోకెలతో, స్వీట్స్ తో ఘనంగా సత్కరించారు. విద్యా రంగంలో విశేష సేవలు, ఉత్తమ బోధనకు సెప్టెంబర్ 5న కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు .సన్మానం మరింత బాధ్యతను పెంచిందని విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకిత భావంతో పనిచేస్తానని శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, ఆంజనేయులు, ఈశ్వరయ్య, సుధాకర్, నాగభూషణం, మహేష్ ,వెంకటేష్, రవి, రమేష్, కృష్ణ ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య భవన భూమి పూజకు భారీగా తరలండి

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 11**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తారీకు ఆదివారం రోజు హైదరాబాద్ ఉప్పల్ భగయత్ లో కొత్తగా నిర్మించనున్న ఆర్యవైశ్య భవన నిర్మాణ కార్యక్రమానికి వనపర్తి జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ భారీగా తరలిరావాలని వనపర్తి జిల్లా ఆర్య వైశ్య సంఘం కోశాధికారి బి. రమేష్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేస్తారని ఆయన తెలిపారు. ఆర్యవైశ్య భవనానికి ప్రభుత్వం ఐదు ఎకరాలు కేటాయించిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాదిలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. భూమి పూజతో పాటు శ్రీనివాస కళ్యాణం ఉంటుందని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఆర్యవైశ్యులు, యువజన సంఘం సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు భారీగా తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయగలరని జిల్లా కోశాధికారి బి.రమేష్ ఒక ప్రకటనలో కోరారు.

## మిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా అమావాస్య పూజలు అన్నప్రసాద వితరణ



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 11**



పెబ్బేరు పురపట్టణం ఆరాధ దైవమైన శ్రీ స్వయంభుమిట్టభక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణమాస అమావాస్య పురస్కరించుకొని శ్రీ స్వయంభుమిట్టభక్తాంజనేయ దేవస్థానం నందు నిర్వహించిన పూజ కార్యక్రమాలు మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినవి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను మరియు అన్న ప్రసాద వితరణను విజయవంతం చేశారు అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు శ్రీ స్వయంభు మిట్ట భక్తాంజనేయ సేవాసమితిశ్రీ స్వయంభు మిట్ట భక్తాంజనేయ దేవస్థానం పెబ్బేరు

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

- **గణపతి మండపాల ఏర్పాటు సమాచారం నమోదు చేసుకోవాలి..**
- **సీఐ సత్యనారాయణ, ఎస్సై కె. క్రాంతి కిరణ్**



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 11:**

శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ,గణపతిమండపాల ఏర్పాటు సమాచారం నమోదు చేసుకోవాలని సీఐ సత్యనారాయణ అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలోని శుక్రవారం నాడు రైతువేదికలో గణేష్ ఉత్సవాల పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై క్రాంతి కిరణ్ తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ...కేసముద్రం మున్సిపాలిటీ, కేసముద్రం మండల పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ శాఖ పోర్టల్‌ట్ట్ps://police-portal.tspolice.gov.in/ ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేయాలని సీఐ సత్యనారాయణ తెలిపారు.ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,ఏ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు. అన్ని వివరాలు మండప నిర్వాహకులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వాలంటీర్ల వివరాలు ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు.ఎలాంటి వివాదాస్పదం కాని ప్రదేశంలో మాత్రమే మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



**గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు.**

1. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.
2. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
3. నిర్దేశించిన సమయనికి నిమజ్జనం పూర్తి చేయాలి.
4. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
5. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.
6. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి.
7. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.
8. మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు.
9. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.
10. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.
11. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి.
12. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.
13. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.
14. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 112గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.
15. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సంఘటనలు సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 112 కి సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## 70వ ఏజిఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం





**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 11:**

మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ పాఠశాల యందు 70వ ఎజిఎఫ్ మండల స్థాయి ఎంపిక క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రీడలవలన శారీరక దృఢత్వం తోపాటు స్నేహభావం పెరుగుతాయని తెలిపారు. అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుల రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించుటకు అనేక క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నందున క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కబడ్డీ, కోకో,వాలీబాల్ అండర్ 14 అండర్ 17 క్రీడలలో మండలం నలుమూలల నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వారందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెయింట్ జోన్స్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రవణ్ కుమార్ రెడ్డి ,క్రీడల కార్యదర్శి దామల్ల విజయచందర్ ,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ ,పీడీలు పద్మ, రవికుమార్, స్రవంతి లలిత, తారక,రమేష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల డబ్ల్యూజేఐ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 11:**



జర్నలిస్టుల ఐక్యత,హక్కుల పరిరక్షణ, సంక్షేమమే లక్ష్యంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) పనిచేస్తోందని జిల్లా అడహాక్ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ లో నిర్వహించిన సమావేశంలో డబ్ల్యూజేఐ కేసముద్రం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షుడిగా కొత్తపల్లి రాములు ,మండల అధ్యక్షుడిగా మారేపాక జగన్, ఉపాధ్యక్షుడిగా బబురి సతీష్, ప్రధాన కార్యదర్శిగా గంధం సతీష్,కోశాధికారిగా రాజేంద్ర చారి, సహాయ కార్యదర్శిగా గంధసిరి యాకన్న లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం మండల అధ్యక్షుడు మారేపాక జగన్,ప్రధాన కార్యదర్శిగా గంధం సతీష్ లను జిల్లా అడహాక్ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి డబ్ల్యూజేఐ నిరంతరం అండగా నిలుస్తుందని తెలిపారు.జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం సంఘం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, హెల్త్ కార్డులు, ఫీజు రాయితీలు తదితర ప్రయోజనాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందేలా కృషి చేస్తామని చెప్పారు.జర్నలిస్టులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జర్నలిస్టుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం లో జిల్లా కమిటీ బాధ్యులు పల్లె శ్రీనివాస్, కొండి సాయికిరణ్, ఆలకుంట్ల శ్రీనివాస్ ,జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 11**

అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని ఆయన కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తో, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వర్షాలు పడాలని భజనా కార్యక్రం చేపట్టిన బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు




**తొలి సమయం, వనపర్తి , సెప్టెంబరు 11**

బుసిరెడ్డిపల్లి గ్రామంలో శ్రావణమాసం మొదలుకొని గ్రామం సంక్షేమంగా ఉండాలని వర్షాలు పడాలని భజనా కార్యక్రం చేపట్టడం జరిగింది సుభిక్షం కావాలని పాడిపంటలు పశుపక్షాదులు అన్నీ కూడా సమృద్ధిగా అభివృద్ధి కావాలని సంకల్పంతోటి గత నెల రోజులుగా భక్తుల ఆధ్వర్యంలో భజన, భక్తుల కార్యక్రం చేపట్టడం జరిగింది. అలాగే అందులో భాగంగా ఈరోజు శ్రావణమాసం అమావాస్య సందర్భంగా పురస్కరించుకొని మన ఆంజనేయస్వామి రామాలయం నుంచి ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలు శ్రీ ఆది మల్లేశ్వర స్వామి (శివాలయం గుడి) వరకు సీతారాములు, లక్ష్మణస్వామి, ఆంజనేయస్వామి, సహితముగా ఊరేగింపు కార్యక్రమము భక్తులు ప్రజలు భజనపరుల ద్వారా ఈరోజు బ్రహ్మాండంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద వితరణ తీర్థ ప్రసాదాలు అందరు కూడా పంచడం జరిగింది. అలాగే అమావాస్య అన్నదాన కార్యక్రమం కూడా ఈరోజు శివాలయంలో జరిపించడం జరిగింది. మరి పూజారి శఠగోపాల్ శ్రీనివాసచార్యులు అలాగే అందరూ భక్తాదుల సహకారంతో బాలాంజనేయ స్వామి భజన మండలి అలాగే గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించబడింది

## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### దిశా నిర్దేశం తొర్రురు ఋూా కృష్ణ కిషోర్



**తొలి సమయం తొర్రురు సెప్టెంబర్ 11**

మరిపెడ పోలీస్ స్టేషన్ నందు ముస్లిం మత పెద్దలతో ఏర్పాటు చేసిన శాంతి సమావేశం నందు తొర్రురు ఋూా కృష్ణ కిషోర్ మాట్లాడుతూ భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని, రాబోవు వినాయక చవితి పండుగ దృష్ట్యా ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకొనేలా ఒకరికొకరు సహకరించుకోవాలి అని, పండుగ సమయంలో సోషల్ మీడియా లో వచ్చే నేర పూరిత మెసేజ్ ల పట్ల అప్రమతంగా ఉండాలి అని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే నేరపూరిత మెసేజ్లు సోషల్ మీడియా గ్రూప్ లో వస్తే పోలీస్ వారికీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం లో మరిపెడ జఱ పవన్ కుమార్, ూఱ గంద్రాతి సతీష్, ూఱ మహబూబి, ూఱ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల డీఐఈఓ ఆకస్మిక

**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 11**

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) శ్రీ నరేంద్ర కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యా బోధన, విద్యార్థుల ప్రగతి, కళాశాల నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. డీఐఈఓ కళాశాలకు చేరుకున్న ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో కళాశాలకు సంబంధించిన అన్ని అధికారిక రికార్డులను డీఐఈఓకు సమర్పించి, వాటి నిర్వహణ మరియు విద్యా కార్యక్రమాల అమలుకు సంబంధించిన వివరాలను ప్రిన్సిపల్ ఇ. జె. మోజెస్ వివరించారు. విద్యార్థుల హాజరు, అకడమిక్ ప్రగతి, పరీక్షల నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను డీఐఈఓ పరిశీలించారు. అనంతరం డీఐఈఓ నరేంద్ర కుమార్ కళాశాల అధ్యాపకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచడం, సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం, ప్రతిభావంతులైన విద్యార్థులను మరింత ప్రోత్సహించడం వంటి అంశాలపై అధ్యాపకులకు మార్గదర్శకత్వం అందించారు.



విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధ్యాపకులు సమన్వయంతో పనిచేసి, ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలని డీఐఈఓ నరేంద్ర కుమార్ సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు. కళాశాల ఫలితాలను మరింత మెరుగుపరిచే దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన రెండవ యూనిట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లను ప్రోత్సహించేందుకు డీఐఈఓ నరేంద్ర కుమార్ మరియు ప్రిన్సిపల్ ఇ జె. మోజెస్ కలిసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



ప్రతిభను గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం, పోటీతత్వం, మంచి మార్కులు సాధించాలనే తపన పెరుగుతుందని వారు పేర్కొన్నారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను డిఐఇఓ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు . ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకోని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతర సాధనతో ముందుకు సాగాలని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, మంచి అలవాట్లు, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇజే మోజేస్ మాట్లాడుతూ, డీఐఈఓ అందించిన సూచనలను అమలు చేస్తూ కళాశాల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించిన ప్రోత్సాహక బహుమతులు కళాశాల విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, మెరుగైన ఫలితాల సాధన కోసం కళాశాల ప్రిన్సిపల్ ఇ. జె. మోజెస్ మరియు అధ్యాపక బృందం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు.

## ఐటీడీఏ పరిధిలో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి

**అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రస్తావించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 11:**

ఐటీడీఏ పరిధిలో విధులు నిర్వహిస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు మెమోరాండం సమర్పించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖకు ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, బాలు నాయక్, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తదితరులు ఈ అంశంపై వినతిపత్రం అందజేశారు. అనంతరం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు ఇప్పటివరకు అప్‌గ్రేడ్ కాలేదని, వాటిని అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి, స్పీకర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీ నాయక్ నరేష్, హరికిషన్, సురేష్, నాగప్రత్యూష




తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15న హమాలీల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**హమాలీలకు సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.**

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 11.**

హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లందు మండలం పోలారంలో రాష్ట్ర సదస్సు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. నిత్యం బరువులు



మోస్తూ పనిచేస్తున్న హమాలీ కార్మికులు అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి హమాలీలకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన హమాలీలకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందించాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పందిర్లపల్లి శ్రీను, కోటయ్య, శ్రీరామ్ యాకస్వామి, మద్దెల రవి, అశోక్, రామ్మూర్తి, శ్రీను, పిచ్చయ్య, రమేష్, వరుణ్ పాల్గొన్నారు.

# 22వ వార్డులో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

- **పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి కౌన్సిలర్ శివకిరణ్.**

**తొలి సమయం , ఇల్లందు;సెప్టెంబర్, 11.**

ఇల్లందు, వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 22వ వార్డులో పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలకు సుమారు 30 మట్టి గణపతి విగ్రహాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శివకిరణ్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం పెరిగే అవకాశం ఉందన్నారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుందని తెలిపారు. పండుగ ఆనందంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని,



పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రజిని, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి చిన్ని, ఆర్పీ మమత, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎస్పీ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో ఎస్ఐఆర్ నోటీసుదారుల విచారణ

- 368 మంది ఓటర్లకు నోటీసులు.
- 247 మంది విచారణకు హాజరు.

**తొలి సమయం, ఇల్లందు,సెప్టెంబర్, 11.**
పట్టణంలోని సీఎస్పీ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం 22వ వార్డులోని 58వ పోలింగ్ స్టేషన్, సీఎస్పీ బస్తీలోని 59వ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు విచారణ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యతపై అధికారులు అవగాహన కల్పించారు. ఓటర్లకు అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చి డీఎల్ఓ సూపర్‌వైజర్లకు అందజేశారు.

### 58, 59వ పోలింగ్ స్టేషన్ల పరిధిలో 368 మందికి నోటీసులు

58వ పోలింగ్ స్టేషన్ పరిధిలో మొత్తం 678 ఓట్లకు గాను మరణించిన, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన, డబుల్ ఓట్లను తొలగించిన అనంతరం 476 ఓట్లు మిగిలాయి. వీరిలో 105 మందికి ఎస్ఐఆర్ నోటీసులు జారీ చేయగా, 82 మంది విచారణకు హాజరై వివరణ ఇచ్చారు. 59వ పోలింగ్ స్టేషన్ పరిధిలో మొత్తం 1,038 ఓట్లకు గాను మరణించిన, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన, డబుల్ ఓట్లను తొలగించిన అనంతరం 845 ఓట్లు మిగిలాయి. వీరిలో 263 మందికి నోటీసులు ఇవ్వగా, 165 మంది విచారణకు హాజరయ్యారు.

### నిరుపేద ఓటర్లకు ప్రజాప్రతినిధుల సహకారం

నోటీసులు అందుకున్న నిరుపేద ఓటర్లు ఇబ్బందులు పడకుండా 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్, సీఎస్పీ బస్తీ సర్పంచ్ మోకాళ్ల లావణ్య కృష్ణ ప్రసాద్ అధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన పత్రాలను సమకూర్చడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు షర్మిలా బేగం, కె.శ్రీనివాస్, కృష్ణమూర్తి, యాకేష్, బీఎల్వోలు అరుణ, ధార లక్ష్మి, ఏ.పద్మావతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

## సూదిమల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ నోటీసుదారుల విచారణ





**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 11.**
సుదిమల్ల గ్రామపంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం, నాడు 126, 127 పోలింగ్ బూత్ స్టేషన్ పరిధిలో ఎస్ ఐ ఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు విచారణ ప్రక్రియ నిర్వహించారు. ఓటర్లకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించి వారికి అవసరమైన సర్టిఫికెట్లను అక్కడికక్కడే పొందుపరిచి బి ఎల్ ఓ సూపర్వైజర్లకు అందజేశారు. 126,127, రెండు బూతుల్లో, 439 నోటీసులు అందించారు, ఇందుకు గాను 371 ఓటర్లు విచారణకు హాజరు అయినారు, 68 మంది ఓటర్లు హాజరు కాలేదు. వీరికి అండగా ప్రజాప్రతినిధులు నిలిచారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఇబ్బంది పడకుండా వార్డ్ మెంబర్లు, సర్పంచ్ మరియు పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది అధికారులతో సమన్వయం చేస్తూ కావలసిన పత్రాలను ఏర్పాటు చేయడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో సుదిమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్, కుంజ సుకయ్య,ఉపసర్పంచ్ ఊకే లక్ష్మీనారాయణ, వార్డు మెంబర్లు, అసిస్టెంట్ తాసిల్దార్ గారి కార్యాలయం నుండి బి .రాజా లింగేశ్వర రాజు, జి .ప్రకాష్ ,పి .నాగయ్య, టి. దేవరాజ్ ,వై. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.
బీఆర్ఎస్ నాయకులపై అట్రాసిటీ కేసు పెట్టాలి...


## మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్11**
ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద దళితులు నడిచిన రోడ్డును పాలు, పసుపు నీళ్లతో శుద్ధిచేసిన బీఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు.దళితులు నడిస్తే రోడ్డు అపవిత్రమైందనడం బీఆర్ఎస్ కుల అహం కారానికి నిదర్శనమన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, పావనిగౌడ్, సంధ్యారాణిలు వారు నడిచిన ప్రాంతాలను పసుపు నీళ్లతో కడిగి అవమానించారని ఆరోపించారు.అదేవిదంగా అసెంబ్లీ నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించడం, దళిత స్పీకర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, మహిళా పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం విడ్డూరంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు దళితుల పట్ల చూపిస్తున్న వివక్షకు ప్రజలు రాబోయే కాలంలో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ సర్కారును ప్రజలు ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## అతన్ని ప్రేమించిమోసపోయా..

విలక్షణ నటిగా గుర్తింపు తెచ్చుకుని దక్షిణాదిలోని అన్ని భాషల్లో సత్తా చాటుతున్నారు ఐశ్వర్య లక్ష్మీ. నటనే కాదు ఏ విషయంపై అయినా కుండబద్ధలు కొట్టినట్లు మాట్లాడటం ఆమె స్టైల్. ఎవరు ఏమనుకున్నా సరే తన మనసులో ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడతారు ఐశ్వర్య. కొద్దిరోజుల క్రితం పెళ్లి, సహజీవనం విషయంలో ఆమె మాట్లాడిన మాటలు హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా రిలేషన్‌పై ఐశ్వర్య చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. కేరళకు చెందిన ఐశ్వర్య లక్ష్మీ.. మెడిసిన్ చదువుకున్నారు. అయితే డాక్టర్ కాకుండా యాక్టింగ్ వైపు వచ్చారు. అప్పటికే మోడలింగ్ చేస్తూ పలు టాప్ బ్రాండ్స్‌కు సంబంధించిన వాణిజ్య ప్రకటనల్లో నటించారు. 2017లో నవిన్ పౌలే సరసన నటించే అవకాశం ఐశ్వర్యకు దక్కింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి గుర్తింపు రావడంతో పాటు మలయాళ, తమిళ భాషల్లో అనూహ్యంగా బిజీ అయ్యారు. మాయానంది, వారాతన్, పొన్నియన్ సెల్వన్, అమ్ము, కుమారి, గట్టా కుస్తీ, హలో మమ్మీ, మామన్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సత్యదేవ్ హీరోగా వచ్చిన గాడ్సే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు ఐశ్వర్య లక్ష్మీ. ఈ ఏడాది తమిళంలో గట్టా కుస్తీ 2 సినిమాతో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం సాయిధరమ్ తేజ్ సరసన సంబరాల ఏటి గట్టు, మలయాళంలో ఆశా సినిమాలలో ఆమె నటిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఐశ్వర్య.. తన సినిమాలు, షూటింగ్స్, ఇతర వ్యక్తిగత వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. 35 ఏళ్లు దాటి 40వైపు చేరుకుంటున్నా ఇంకా పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్‌గానే ఎంజాయ్ చేస్తున్నారు ఈ ముద్దుగుమ్మ. పలుమార్లు ఐశ్వర్య లక్ష్మీ ప్రేమలో పడినట్లుగా రూమర్స్ రాగా.. వాటిని ఆమె ఖండించారు. నేను సింగిల్‌గా చాలా హ్యాపీగా ఉన్నాను.. నన్ను డబుల్ చేసేందుకు ప్రయత్నించొద్దని ఫ్యాన్స్‌పై విరుచుకుపడింది ఐశ్వర్య. జీవితంలో నేను పెళ్లి చేసుకోను.. ఎంతోమంది సన్నిహితులను చాలా దగ్గరి నుంచి చూశా. పెళ్లి కారణంగా కలల్ని చంపుకుని, వ్యక్తిగతంగానూ వారు ఎదగలేకపోతున్నారు. ఇవన్నీ చూసి, ఆలోచించి జీవితంలో పెళ్లి చేసుకోకూడదని నిర్ణయించుకున్నాను. సంతోషకరమైన జీవితాన్ని గడపటానికి పెళ్లి అనేది తప్పనిసరి కాదు. పెళ్లి చేసుకుని విడిపోవడం కంటే, సహజీవనం బెస్ట్ అని ఐశ్వర్య లక్ష్మీ బోల్డ్ కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పెళ్లి, ప్రేమపై ఐశ్వర్య లక్ష్మీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను గతంలో ఓ రిలేషన్‌లో మోసపోయా, స్వతహాగా నేను ఆకర్షణలకు లొంగను, అలాంటి ఓ వ్యక్తిని పూర్తి నమ్మి అతని చేతిలో మోసపోయా. ఈ రిలేషన్ ముగిసిన తర్వాతే నా చుట్టూ ఏం జరుగుతుందో తెలుస్తోంది. ఓ మహిళ నన్ను కలిసిన తర్వాతే అతని మోసం బయటపడింది. ఇందులో తన తప్పు లేకపోవడం వల్లే ఆమెపై నాకెలాంటి కోపం రాలేదు. ఈ విషయం గురించి రెండు రోజులు మాత్రమే బాధపడ్డా.. ఆ తర్వాత దానిని మరిచిపోయానని ఐశ్వర్య లక్ష్మీ పేర్కొన్నారు.



## ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ మూవీ మందాడి



సూరి, సుహాస్ మెయిన్ లీడ్స్ గా తెరకెక్కిన తమిళ్ సినిమా 'మండాడి'. ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్ పై ఎల్రెడ్ కుమార్ నిర్మాణంలో మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమాలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటించగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్.. పలువురు కీలక పాత్రలను పోషించారు. మండాడి సినిమా నేడు సెప్టెంబర్ 10న తమిళ్, తెలుగులో రిలీజ్ అయింది. కళింగపట్నంను సట్టపులి(సుహాస్) రూల్ చేస్తూ ఉంటాడు. ఆ ఊళ్ళో సముద్రంలో జరిగే పడవపోటీలు ఎన్నో ఏళ్లుగా చాలా ఫేమస్. 20 ఏళ్లుగా సట్టపులి సునామి రైడర్స్ టీమ్ తో ఆ ఊరిని గెలిపిస్తూ ఉంటాడు. శ్రీను(రవీంద్ర విజయ్) కొడుకు మల్లేష్(మిథున్ జై శంకర్) పడవల పోటీకి సంబంధించిన ఓ విషయంలో గొడవ జరిగి సట్టపులి కొడుకుపై దాడి చేస్తాడు. అది మిస్ అవ్వడంతో ఓ అమ్మాయి సాయంతో హైదరాబాద్ లో ఉన్న ముత్తు కాళీ(సూరి) దగ్గర తలదాచుకుని ఉంటాడు. ముత్తుకాళీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ గా ఉంటూ ఓ స్విమ్మింగ్ పూల్ లో పనిచేస్తూ ఉంటాడు. కానీ సట్టపులి మనుషులు మల్లేష్ ని చంపడానికి అక్కడికి కూడా రావడంతో 20 ఏళ్లుగా ఊరికి వెళ్లని ముత్తుకాళీ మల్లేష్ ని తీసుకొని ఊరికి వస్తాడు. అక్కడ పెద్దలు సట్టపులికి ముత్తుకాళీ మధ్య రాజి కుదర్చాలని ట్రై చేసినా అక్కడ పెద్ద గొడవ అవుతుంది. దాంతో కళింగపట్నం నుంచి రెండు టీమ్స్ పోటీ చేయాలి ఎవరు ఓడిపోతే వాళ్ళు ఆటని వదిలేయాలి అని నిర్ణయిస్తారు. పోటీకి కొన్ని రోజులు సమయం ఉండటంతో కొత్తవాళ్లకు ముత్తుకాళీ తన కళింగ వారియర్స్ టీమ్ గా ట్రైనింగ్ ఇస్తూ ఉంటాడు. సట్టపులి, అతని కొడుకు పోటీ ఎలాగైనా గెలవాలని కుట్రలు పన్నుతూ ఉంటారు. ఓ ప్రాక్టీస్ మ్యాచ్ లో ముత్తుకాళీ టీమ్ పడవ బోల్తా పడి పోటీలో ఉన్నవాళ్లు హాస్పిటల్ పాలవుతారు. దీంతో కళింగ వారియర్స్ కి పోటీల్లో ఎలా పాల్గొనాలో అర్థం కాదు. మరోవైపు 20 ఏళ్ళ క్రితం ముత్తుకాళీ ఒకప్పుడు తన తల్లి ఏంజిల్ (మహిమా నంబియార్)ని ప్రేమించిన వ్యక్తి అని తెలిసి మల్లేష్ ముత్తుకాళీ పై కోపంగా ఉంటాడు. అసలు 20 ఏళ్ళ క్రితం ఆ ఊళ్ళో ఏం జరిగింది? బెస్ట్ ఫ్రెండ్స్ గా ఉండే సట్టపులి -- ముత్తుకాళీ శత్రువులు ఎలా అయ్యారు? ఏంజిల్ -- ముత్తుకాళీ ప్రేమ ఎందుకు విఫలమైంది? పోటీలో గెలవడానికి సట్టపులి చేసే కుట్రలు ఏంటి? ఫైనల్ పోటీలో ముత్తుకాళీ టీమ్ గెలుస్తుందా? సముద్రంలో జరిగే సంఘటనలు ఏంటి.. ఇవన్నీ తెలియాలంటే తెరపై చూడాల్సిందే.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...